

## దొడ్డి కొమురయ్య సేవలు చిరస్మరణీయం

### బిసి సంక్షేమ శాఖ ఉప సంచాలకులు జి.ఆశన్న

**ప్రజాపక్షం/సిటీ బ్యూరో :** సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య సేవలు చిరస్మరణీయమని బిసి సంక్షేమ శాఖ ఉపసంచాలకులు జి.ఆశన్న అన్నారు. కలక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం దొడ్డి కొమురయ్య 99వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి వీరమరణం పొందిన వీరుడిగా ఆయన చరిత్రలో చిరస్మరణీయుడిగా నిలిచిపోతారన్నారు. ఆయన ధైర్యం, త్యాగం, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం మనకు స్ఫూర్తి దాయకం అని చెప్పారు. రైతుల హక్కులు, పేదల సంక్షేమం కోసం ఆయన చేసిన త్యాగం ఎప్పటికి మరవలేనిదన్నారు. యువత ఆయనను స్ఫూర్తిగా తీసుకుని సమాజంలో న్యాయం, సమానత్వం కోసం కృషి చేయాలని చెప్పారు. దొడ్డి కొమురయ్య మార్గంలో నడుస్తూ ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, కలక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొచ్చి ఎస్‌డిఐలో ఆరునెలలు శిక్షణ

### గిరిజనుల అభివృద్ధి అధికారి ఆర్.కోటాజి

**ప్రజాపక్షం/సిటీ బ్యూరో :** కేరళలోని కొచ్చిలో ఆరు నెలల పాటు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ఇస్తున్నట్లు గిరిజనుల అభివృద్ధి అధికారి ఆర్.కోటాజి ఒక ప్రకటనలో తెలిపారు. కొచ్చి స్కిల్ డెవలప్‌మెంట్ ఇనిస్టిట్యూట్(ఎస్‌డిఐ)లో పబ్లిక్ సెక్టార్ ఆయిల్ కంపెనీలు ఇందులో ప్రధానంగా భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ సహకారంతో పూర్తి వసతి( రెసిడెన్షియల్) కల్పించి నైపుణ్యాభివృద్ధి కోర్సుల్లో శిక్షణ తరగతులు నిర్వహించబడుతున్నాయన్నారు. జిల్లాలోని గిరిజనులు ఈ అవకాశం వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఆసక్తి గల అభ్యర్థులు గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయానికి సమాచారం ఇచ్చి ఆన్‌లైన్ దరఖాస్తు ఫారం నింపి దాని జిరాక్స్ ప్రతిని కార్యాలయంలో సమర్పించాలని ఆయన పేర్కొన్నారు.



## పార్క్ స్థలం కబ్జాకాకుండా చూడాలి

### బిఆర్‌ఎస్ నేత మన్నె గోవర్ధన్‌రెడ్డి

**ప్రజాపక్షం/బంజారాహిల్స్ :** ఆక్రమణకు గురవుతున్న పార్క్ స్థలాన్ని బిఆర్‌ఎస్ ఖైరతాబాద్ ఇంచార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి సందర్శించారు. ఈ మేరకు జూబ్లీహిల్స్ డివిజన్ రోడ్ నెం9 టీవీ5 ఆఫీస్ లైన్‌లో ఉన్న బల్దియా ట్రీ పార్కు ఆక్రమణకు గురవుతున్నందని స్థానికుల ఫిర్యాదు మేరకు శుక్రవారం గోవర్ధన్‌రెడ్డి పార్కు స్థలాన్ని పరిశీలించి మాట్లాడుతూ... ప్రభుత్వ పార్కు కబ్జాకి గురి కాకుండా చూడాలని.. ఇప్పటికే కేటాయించిన రూ.12 లక్షల వ్యయంతో పార్క్ చుట్టూ ప్రహరీని నిర్మించాలన్నారు. ప్రహరీతో పాటు గ్రిల్స్, ఐరన్‌గేట్ ఏర్పాటు విషయంలో బల్దియా ఏఈ వెంకటేష్‌తో చర్చించినట్లు తెలిపారు.

## ముగ్గురికి ప్రాణదానం

### రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ మృతి



**ప్రజాపక్షం/సిటీబ్యూరో :** మరణానంతరం కానిస్టేబుల్ జీవించాడు. మరణాంతరం ఆయన అవయవాలను ముగ్గురికి దానం చేయడం జరిగింది. అంబర్‌పేట్ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో ఎఆర్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న కంబాల శంకర్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి బ్రెయిన్ డెడ్ అయ్యింది. విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేసిన శంకర్ ఆకస్మికంగా మృతిచెందడం పోలీస్ శాఖలోనే కాకుండా స్థానిక ప్రజల్లో కూడా తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. అయితే పుట్టెడు దుఃఖంలోనూ శంకర్ కుటుంబ సభ్యులు తీసుకున్న నిర్ణయం సమాజానికి ఆదర్శంగా నిలిచింది. తన కుమారుడు ఇక లేడన్న బాధను పక్కన పెట్టి, మరొకరి ప్రాణాలు కాపాడాలనే గొప్ప సంకల్పంతో ఆయన తండ్రి అవయవ దానం చేసేందుకు ముందుకు వచ్చారు. శంకర్ కిడ్నీలు, లివర్ దానం చేయడంతో ముగ్గురు ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులు కొత్త జీవితం పొందారు. ఈ మహోన్నత నిర్ణయం ద్వారా శంకర్ మరణానంతరం కూడా జీవించి ఉన్నట్లే అని పలువురు అభిప్రాయపడుతున్నారు. సమాజంలో అవయవ దానం పట్ల అవగాహన పెంచేలా ఘటన నిలిచింది. శంకర్ కుటుంబ సభ్యులు చూపిన మానవత్వం నిజంగా అభినందనీయం. వారి త్యాగం మరెందరికో స్ఫూర్తిగా నిలవనుంది.

## మానవత్వం చాటిన సిఐ రామకృష్ణ

**ప్రజాపక్షం/సికింద్రాబాద్ :** ఇంట్లో నుంచి గెంటేసిన కుటుంబ సభ్యులను సముదాయించి.. సదరు వ్యక్తిని వారికి అప్పగించి పోలీసులు మానవత్వం చాటుకున్నారు. చిలకలగూడ సిఐ వాలిశెట్టి రామకృష్ణ చొరవతో ఓ వ్యక్తికి న్యాయం జరిగింది. మూడు రోజుల క్రితం గాంధీ ఆసుపత్రి వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో గాంధీ మెట్రో స్టేషన్ కింద ఫుట్‌పాత్‌పై ఓ వ్యక్తి ఒకింత అపస్మారక స్థితిలో దిగాలుగా కూర్చుని ఉన్నాడు. వెంటనే సిఐ సదరు వ్యక్తిని తన సిబ్బంది, హెడ్ కానిస్టేబుల్ పూస శ్రీనివాస్‌తో కలిసి గాంధీ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. రెండు రోజుల పాటు వైద్యం అందిన అనంతరం సదరు వ్యక్తి తేరుకోవడం జరిగింది. ఈ సందర్భంలోనే నీవు ఎవరు? ఎందుకు ఇక్కడ ఉన్నావు? కుటుంబ సభ్యులు లేరా? అని వివరాలు సేకరించారు. దీంతో అతని చిరునామా సీతాఫల్ మండి ప్రాంతంగా గుర్తించారు. వెంటనే అక్కడికి చేరుకుని విచారించగా.. అతని భార్య, కుమారుడు ఫుట్‌పాత్‌పై వదిలి వెళ్లినట్లు తెలిసింది. అనంతరం సిఐ రామకృష్ణ కుటుంబ సభ్యులను పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించి, ఇలాంటి నిర్లక్ష్యం మళ్లీ పునరావృతం అయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సిఐ రామకృష్ణ చొరవతో ఓ అభాగ్యుడికి తిరిగి పునరావాసం దక్కిందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.



# అర్చకత్వం బ్రాహ్మణ కులవృత్తిగా ప్రకటించాలి

### మందకృష్ణ మాదిగ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

### బ్రాహ్మణ ఆర్గనైజేషన్ ఫర్ సోషల్ సర్వీస్




**ప్రజాపక్షం/ఖైరతాబాద్:** అర్చకత్వం బ్రాహ్మణ కులవృత్తిగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని బ్రాహ్మణ ఆర్గనైజేషన్ ఫర్ సోషల్ సర్వీస్ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బ్రాహ్మిన్ ఆర్గనైజేషన్స్ ఫర్ సోషల్ సర్వీస్(బాస్) చీఫ్ కోఆర్డినేటర్ బసవరాజు శ్రీనివాస్, రాఘవేంద్రశర్మ గోపలకృష్ణమాచార్యులు, వాసుదేవశర్మ, నారాయణం చక్రవర్తిశర్మ, రామచంద్రమూర్తి మాట్లాడారు... దేవాలయాలలో పూజా విధానం నుంచి పూజారులుగా బ్రాహ్మణులను తీసివేయాలని.. వారు దేవదూతలా? బ్రాహ్మణులు పూజారిగా పేటెంట్ కలిగి ఉన్నారా? అంటూ ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ మీడియా సమావేశంలో చేసిన వ్యాఖ్యలను తెలంగాణ రాష్ట్రములో ఉన్న అన్ని బ్రాహ్మణ సంఘాల తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. భారత ప్రభుత్వం నుంచి పద్మశ్రీ పొంది సమాజంలో అసమానతలు సృష్టించే విధంగా మాట్లాడటం శోచనీయమని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే భారత ప్రభుత్వం స్పందించి బ్రాహ్మణుల మీద వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన కృష్ణ మాదిగ పద్మశ్రీ అవార్డు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. యుగయుగాలుగా దేవాలయాలలో పూజారులుగా పనిచేస్తున్నది, వేదాలు చదువుతున్నది, నేర్పుతున్నది.. బ్రాహ్మణులేనని వారు గుర్తుచేశారు. ఈనాటికి దేశంలో సనాతన ధర్మం పరిడవిల్లేందుకు, హిందూధర్మం, సంస్కృతీ, సాంప్రదాయాలు నిలిచేలా ఉన్నాయంటే అందుకు బ్రాహ్మణులే కారణమని తెలిపారు. సమాజంలో అసమానతలు పోయి సమానత్వం రావాలంటే ఏళ్ల తరబడిగా వున్న రిజర్వేషన్ల కొనసాగింపును ప్రభుత్వాలు పరిశీలించాలని కోరారు. బ్రాహ్మణులకు కూడా అట్రాసిటీ చట్టం తేవాలని అన్నారు. సమాజంలో బ్రాహ్మణుల గౌరవానికి భంగం కలిగించాలని ప్రయత్నిస్తే చూస్తూ కూర్చోలేమని బాస్ టీం సభ్యులు తెలియచేశారు. మతం మార్చుకుని రిజర్వేషన్లు అనుభవిస్తూ రెండుమతాలకు దెబ్బకొడుతున్న దళిత క్రైస్తవుల వైనాన్ని హైందవ కులాల వారు గమనించాలని కోరారు. సమావేశంలో బాస్‌టీం సభ్యులు, ఎంవి శాస్త్రి, సుబ్బారావు, లక్ష్మీ నారాయణ, దేశాయ్, రాఘవరావు, ప్రమోద్, జ్యోతి, గంగేశ్వర్, కైలాష్, శ్రీనివాసరావు, సుధాకర శర్మ, బాలసాయి తదితరులు పాల్గొన్నారు.

## కూతురుకు ‘లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కాలేజీ’ వేధింపులు!

### హాల్‌టికెట్ ఇచ్చి పరీక్షలకు అనుమతివ్వాలి

### మీడియాతో బాధిత విద్యార్థిని తల్లి దీప్తి డిమాండ్

**ప్రజాపక్షం/హిమాయత్‌నగర్ :** తన కూతురును తోటి విద్యార్థుల ముందు ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కాలేజీ ఫ్యాకల్టీ దూషించి మానసిక వేధింపులకు గురిచేసిందని బాధిత విద్యార్థిని తల్లి దీప్తి ఆరోపించారు. శుక్రవారం హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జాతీయ మానవ హక్కుల కమిటీ వైస్‌చైర్మన్ దివ్యశ్రీ, జాతీయ న్యాయ సలహాదారులు భానుమూర్తితో కలిసి ఆమె మాట్లాడారు. ఉప్పల్‌లోని లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కాలేజీలో తన కూతురు డిగ్రీ ఫైనలియర్ చదువుతున్నదన్నారు. అనారోగ్యంతో తన కూతురు గత కొంతకాలంగా కాలేజీకి వెళ్లలేదని, మెడికల్ సర్టిఫికెట్ అందజేసినా ఇంటర్నల్స్ పరీక్షలకు అనుమతించలేదని వాపోయారు. తన కూతురును ఇతర విద్యార్థుల ముందు కాలేజీ ప్రిన్సిపాల్ దూషించి, అవమానించారని ఆరోపించారు. ఈ విషయమై గత మార్చి 28న ఉప్పల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోలేదని ఆరోపించారు. ఇప్పటికే బ్యాక్‌లాగ్ పరీక్షల భయంతో ఉన్న తన కూతురు ప్రిన్సిపాల్ వేధింపులతో తీవ్ర మనస్తాపం చెందిందన్నారు. ఇప్పటికైనా కాలేజీ యాజమాన్యం తన కూతురుకు హాల్ టికెట్ ఇచ్చి, సజావుగా పరీక్షలు రాసే అవకాశం కల్పించాలని, క్షమాపణలు తెలపాలని దీప్తి డిమాండ్ చేశారు.

## ఎస్ఐఆర్ నిబంధనలు ఉల్లంఘన



**ప్రజాపక్షం/చార్మినార్:** ఎస్ఐఆర్ ప్రక్రియను అధికారులు కాకుండా స్వయంగా ఎంఐఎం కార్యకర్తలు నిర్వహించడం ఏమిటని హైదరాబాద్ బిజెపి ఉపాధ్యక్షుడు, స్టేట్ ఎలక్షన్ అఫైర్స్ కమిటీ సభ్యుడు వెంకటరమణ ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాద్ పార్లమెంట్ పరిధిలోని చాంద్రాయణగుట్ట నియోజకవర్గంలో ఎంఐఎం పార్టీకి చెందిన కొందరు కార్యకర్తలు, నాయకులు బూత్ లెవెల్ అధికారుల వద్ద నుంచి యూజర్ ఐడి, పాస్‌వర్డ్‌లను తీసుకుని స్వయంగా ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్వహించడం జరుగుతుందని ఆరోపించారు. ఈ చర్యలు పూర్తిగా చట్టవిరుద్ధమైనందున ఎన్నికల అధికారులు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

# భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే



**ప్రజాపక్షం/అబిడ్స్/కంటోన్మెంట్:** మానవాళి పాప పరిహారం కోసం శిలువపై ప్రాణ త్యాగం చేసిన జీసస్ ను స్మరిస్తూ శుక్రవారం క్రైస్తవులు గుడ్ ఫ్రైడేను భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. క్యూర్ పరిధిలోని చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. శిలువపై నుంచి యేసుక్రీస్తు విశ్వమానవాళికి ప్రేమ సందేశాన్ని అందించిన ఘట్టాలకు ప్రదర్శించారు. గుడ్ ఫ్రైడే పురస్కరించుకొని సంబంధించిన ప్రదర్శనలు భక్తుల హృదయాలపై చెరగని ముద్ర వేశాయి. కోఠి, అబిడ్స్, ఘన్‌ఫౌండ్రీ, లక్డీకాపూల్, హిమాయత్ నగర్, సికింద్రాబాద్, రాణిగంజ్, ప్యాట్నీ, కంటోన్మెంట్, దిల్‌సుఖ్‌నగర్, మియాపూర్, కూకట్‌పల్లి, ఎర్రగడ్డ, తదితర ప్రాంతాల్లోని చర్చల్లో శుక్రవారం గుడ్ ఫ్రైడేను క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఫాదర్లు, పాస్టర్లు, చర్చిల్లో గుడ్ ఫ్రైడే సందర్భంగా ప్రత్యేక ఆరాధనల సేవలు, శిలువ మార్గం, భక్తి శ్రద్ధలతో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఏసు త్యాగాన్ని స్మరిస్తూ ఉపవాసాలు, ప్రార్థనలతో గడిపారు. ఇదిలాఉండగా... కంటోన్మెంట్ ప్రాంతంలో రన్ ఫర్ జీసస్ ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. విమోచన కృపను ధ్యానిస్తూ ప్రగాఢమైన భక్తి శ్రద్ధలతో లైఫ్ ఛేంజింగ్ రివైవల్ చర్చ్ పిజే స్టీఫెన్ పాల్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే ఆచరణ, సువార్త శాంతి ర్యాలీ నిర్వహించారు. సికింద్రాబాద్‌లోని కేజేఆర్ గార్డెన్స్ నుంచి ప్రారంభమైన శాంతి ర్యాలీలో ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొన్నారు. ర్యాలీని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఏసుక్రీస్తు చనిపోయిన రోజును గుడ్ ఫ్రైడే అని ఎందుకు అంటారంటే సకల మానవాళి కష్టాలను తన కష్టంగా భావించి తన ప్రాణాలను లోక కల్యాణం కోసం తృణప్రాయంగా త్యాగం చేసిన ఏసుక్రీస్తు మళ్లీ ఈస్టర్ సండే రోజు తిరిగి వస్తాడనే నమ్మకంతో భక్తులు ఉంటారని అన్నారు. శిలువపై యేసుక్రీస్తు ప్రభువు చేసిన త్యాగంలో మూర్తీభవించిన ప్రేమ, నిరీక్షణ, క్షమాపణ, శాంతి వంటి విలువలను శాంతి ర్యాలీలో పాల్గొన్న వారికి ఎమ్మెల్యే వివరించి, ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో ఆ విలువలను పాటిస్తూ ఆధ్యాత్మిక చింతనతో జీవనం కొనసాగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వందలాది మంది దైవజనులు పాల్గొన్నారు.

# వందేళ్ల ప్రజా పోరాటాలకు ప్రతీక ఎర్రజెండా

### సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, సిపిఐ మహబూబ్‌నగర్ నియోజకవర్గం కార్యదర్శి పి.సురేష్



**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ :** కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాతో పాటు రాజ్యాధినేతలు ఉదరగొడుతున్న కమ్యూనిజం అంతం కేవలం పగటి కలలేనని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, సిపిఐ మహబూబ్‌నగర్ నియోజకవర్గ కార్యదర్శి పి.సురేష్ అభివర్ణించారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా చేపడుతున్న ఇంటింటికి సిపిఐ ప్రజలతో ఉద్యమ నిధి సేకరణ కార్యక్రమంలో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని న్యూటౌన్, ప్రేమ్‌నగర్, మెట్టుగడ్డ, ఏరియాలో ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలపై సర్వే చేసి వందేళ్ల ఎర్రజెండాకు ఉద్యమనిధి చేయూత అందించాలని కోరుతూ విరాళాలను సేకరించారు. ఈ సందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ భరత గడ్డ స్వేచ్ఛ స్వతంత్ర విముక్తే నడిచిన జాతీయ స్వగ్రామంలో తాడిత పీడిత ప్రజల పక్షాన దున్నేవాడికే భూమి అంటూ జమీందారులు, దేశ్ ముక్, రజాకర్లపై సాగిన రైతాంగ సాయుధ వీరోచిత పోరాటంలో, అంటరానితనం అస్పృశ్యతపై రాజీలేని సామాజిక ఆత్మగౌరవ పోరాటంలో సిపిఐ చారిత్రాత్మకమైన పాత్ర పోషించడమే కాకుండా అనేకమంది విప్లవ కమ్యూనిస్టు యోధుల దత్తార్పణతో ఎర్రజెండా వన్నె మరింత ఎరుపెక్కిందని అన్నారు. స్వలాభం కోసం బూర్జువా దళారి రాజకీయ శక్తులు అధికారం కోసం కులం మతం ప్రాంతం విద్వేశాలు రెచ్చగొడుతూ రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని మండిపడ్డారు. ఇంటింటా సిపిఐ కార్యక్రమం దేశవ్యాప్తంగా పది రోజుల పాటు కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏఐటియుసి నాయకులు రంగన్న, యాదయ్య, మహేష్, శేఖర్, అంజి, బాలరాజ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# విజన్ 2047తో మహబూబ్‌నగర్ అభివృద్ధి

### ఎడ్యుకేషన్, తాగునీరు, అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌పై సమగ్ర ప్రణాళికలు : ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి




**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ :** మహబూబ్ నగర్ పట్టణాన్ని భవిష్యత్తులో ఒక సమగ్ర, ప్రణాళికాబద్ధమైన నగరంగా తీర్చిదిద్దే దిశగా అడుగులు వేస్తున్నామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 2 సంవత్సరాల 3 నెలల కాలంలో చేసిన అభివృద్ధిని వివరిస్తూ, గతంలో ఎన్నడూ ఎవ్వరూ ఊహించని విధంగా మహబూబ్ నగర్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశీస్సులతో ఎడ్యుకేషన్ హబ్ గా అభివృద్ధి చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఇంజనీరింగ్ డిగ్రీ జూనియర్ కాలేజీలు, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు, అడ్వాన్స్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్లు, ట్రిపుల్ ఐటీ, ఇంటిగ్రేటెడ్ రెడిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటు ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే లక్ష్యంతో ఎన్నో ఉత్తమ విద్యాసంస్థలు పట్టణానికి తెస్తున్నాం అని, కొత్తగా వచ్చే విద్యా సంస్థ ల ద్వారా ఇతర జిల్లాల నుంచి విద్యార్థుల రాక పెరిగి, రెంటర్ హౌసింగ్, చిన్న వ్యాపారాలు అభివృద్ధి చెందుతూ స్థానిక ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతోందరన్నారు. తాగునీటి సరఫరా, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, రోడ్లు, అర్బన్ ప్లానింగ్ రంగాలలో సమగ్ర ప్రణాళికలు చేపడుతున్నారు. మహబూబ్ నగర్ పట్టణాన్ని మున్సిపాలిటీ నుంచి మున్సిపల్ కార్పొరేషన్‌గా అప్‌గ్రేడ్ చేయడానికి అసెంబ్లీలో బిల్లు పెట్టి పాస్ చేయించామని, దీని ద్వారా పట్టణంలో పెద్ద స్థాయి అభివృద్ధి జరగడమే కాకుండా ప్రాజెక్టులకు అవసరమైన నిధులు సైతం సులభంగా లభించే అవకాశం ఉందన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ గా అభివృద్ధి చెందిన తర్వాత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అధిక నిధులు పొందే మార్గం సుగమం అయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కార్పొరేటర్లు ఎస్. శేఖర్, పెద్ద గొల్ల నర్సింహులు, రమేష్ రెడ్డి, కిషన్ నాయక్, పాల్గొన్నారు.



## స్మరణిక సంచిక ఆవిష్కరణ

**ప్రజాపక్షం/త్యాగరాయగానసభ:** ఆత్మీయుల జ్ఞాపకాల తోరణం స్మరణిక సంచికను త్యాగరాయగానసభలో జిబిఆర్ ఆరాధన కల్చరల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. వివి రాఘవరెడ్డి, డాక్టర్ రామరాజు, శ్రీనివాసరావు, జానీ భాష, పెద్దూరు వెంకట దాసు, పొత్తూరు విజయలక్ష్మి సంపాదకవర్గం ఆధ్వర్యంలో ప్రముఖ సాంస్కృతిక సంస్థ జిబిఆర్ ఆరాధన కల్చరల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు గుదిబండి వెంకటరెడ్డి జ్ఞాపకార్థం స్మరణిక రూపొందించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విజయబాబు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పూర్వ అధికార భాషా సంఘం అధ్యక్షుడు విజయబాబు, యువకళావాహిని అధ్యక్షుడు లంక లక్ష్మీ నారాయణ, దక్షిణ మధ్య రైల్వే పూర్వ జనరల్ మేనేజర్ రామకృష్ణ, రసమయ అధ్యక్షుడు డా.ఎంకె రాము, వంశీ సంస్థల అధినేత డాక్టర్ వంశీ రామరాజు, కిన్నెర మద్దాలి రఘురాం, సత్కలా భారతి, సత్యనారాయణ, సాహితీవేత్త వోలేటి పార్వతీశం తదితరులు అతిథులుగా హాజరయ్యారు.



## సొంత ఇంట్లోనే చోరీ

**ప్రజాపక్షం/చాంద్రాయణగుట్ట:** సొంత ఇంట్లోనే తల్లి, చెల్లికి చెందిన బంగారు ఆభరణాల దొంగతనం చేసిన ఓ యువకుడి వ్యవహారమిది. తండ్రి ఫిర్యాదుతో కుమారుడితో సహా ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి వారి నుంచి 137 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకున్నారు. కంచన్‌బాగ్ పిఎస్ పరిధిలో చోటుచేసుకున్న ఘటన వివరాలు... ఈ ఏడాది మార్చి 31న, హాఫీజ్‌బాబానగర్‌కు చెందిన మహ్మద్ రహ్మత్ షరీఫ్ కంచన్‌బాగ్ పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. జనవరి 17న తన భార్య, కుమార్తెకు చెందిన బంగారు ఆభరణాలను బీరువాలో భద్రపరిచామని, మార్చి 29న తనిఖీ చేయగా అవి కనిపించలేదని పేర్కొన్నారు. గుర్తుతెలియని వ్యక్తులు ఈ దొంగతనానికి పాల్పడి ఉంటారని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. విచారణ ప్రారంభించిన పోలీసులకు ఫిర్యాదుదారుడి కుమారుడు మహ్మద్ అద్నాన్ షరీఫ్‌పై అనుమానం రావడంతో విచారించగా.. వ్యవహారం వెలుగులోకి వచ్చింది. అతని స్నేహితులైన మహ్మద్ రెహాన్ ఉద్దీన్, మహ్మద్ సమీర్‌తో కలిసి 137 గ్రాముల బంగారు ఆభరణాలు చోరీ చేసినట్లు తేలింది. విలాసవంతమైన జీవితానికి అలవాటుపడటంతో పాటు సులువుగా డబ్బు సంపాదించాలని రెహాన్ ఇంట్లో ఉన్న తల్లి, చెల్లికి సంబంధించిన ఆభరణాలను దొంగిలించాడు. కేసు చాంద్రాయణగుట్ట డివిజన్ ఏసీపీ ఎ.సుధాకర్ పర్యవేక్షణలో, కంచన్‌బాగ్ సీఐ వై.కమల్ కుమార్, ఎస్ఐ కె.రాజు, క్రైమ్ సిబ్బంది పకడ్బందీగా ఆధారాలు సేకరించి నిందితులను పట్టుకున్నారు. కేసును ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన పోలీసు బృందాన్ని ఉన్నతాధికారులు అభినందించారు.



## అమరావతికి చట్టబద్ధత గర్వించదగ్గ విజయం

### హర్షం ప్రకటించిన తెలంగాణ తెలుగు తమ్ముళ్లు

**ప్రజాపక్షం/ముషీరాబాద్:** టిడిపి అధినేత, ఎపి సిఎం చంద్రబాబునాయుడి దూరదృష్టికి దక్కిన అద్భుత గౌరవం.. అమరావతికి చట్టబద్ధత అని తెలంగాణ తెలుగు తమ్ముళ్లు అర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు టిడిపిపి సికింద్రాబాద్ పార్లమెంటు నాయకులు నల్లెల్ల కిషోర్, బాలరాజ్‌గౌడ్ తదితరులు ఎపి రాజధానిగా అమరావతికి భారత పార్లమెంట్ ఉభయ సభల్లో చట్టబద్ధత కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల ఆనందం వ్యక్తం చేయడం జరిగింది. పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో స్వీట్లు పంచుకుని సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో టిడిపి నేతలు జి.అనిల్ కురుమ, తడక వినోద్, పరుశురామ్, భాను ప్రకాష్, సుక్రవేది, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## పద్మశాలి సంఘం నూతన కమిటీ

**ప్రజాపక్షం/సికింద్రాబాద్ :** పద్మశాలి సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని సికింద్రాబాద్ పద్మశాలీ సంఘం నూతన అధ్యక్షుడు మంద జగన్ హామీ ఇచ్చారు. వారాసిగూడ, అంబర్‌నగర్ ఏకశిలా చౌరస్తా పద్మశాలి సంఘంలో శుక్రవారం జరిగిన సమావేశంలో సభ్యుల సమక్షంలో సికింద్రాబాద్ పద్మశాలి సంఘానికి నూతన అధ్యక్షుడిగా అంబర్‌నగర్‌కు చెందిన, బిఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు మంద జగన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నమ్మకంతో అధ్యక్షుడిగా ఎన్నుకున్న సికింద్రాబాద్ పద్మశాలి సంఘం సభ్యులకు జగన్ కృతజ్ఞతలు తెలిపారు.

## మౌనంగా సంభాషిస్తున్న కళాఖండాలు

### సైబరాబాద్ సిపి డా.ఎం.రమేష్

**ప్రజాపక్షం/సిటీబ్యూరో :** అద్భుతమైన కళాఖండాలు.. మౌనంగా సంభాషిస్తూ ఎన్నో ఊసులు చెబుతున్నాయని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం.రమేష్ అన్నారు. మనసుకు ప్రశాంతను ఇచ్చి మరో లోకంలో విహరింపచేసే ఆర్ట్ షోను ప్రతిఒక్కరూ సందర్శించాలని ఆయన పిలుపునిచ్చారు. శుక్రవారం జూబ్లీహిల్స్ కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటైన ఇండియా ఆర్ట్ ఫెస్టివల్‌ను ఆయన ప్రారంభించి ప్రసంగించారు. ఈ కళా ప్రదర్శన హైదరాబాద్ నగరంలో కళా స్ఫూర్తిని మరింత ఉత్సాహంగా తీర్చిదిద్దుతుందన్నారు. కళాభిమానులు, కళాకారులు, క్యూరేటర్, రచయితలు ఒకే వేదికపై చేరి ఈ మహోత్సవాన్ని నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. ఇదిలాఉండగా 30 గ్యాలరీల ద్వారా ప్రతినిధ్యం వహిస్తున్న దాదాపు 300 మంది కళాకారులు రూపొందించిన 3,000కు పైగా కళాఖండాలు ప్రదర్శనలో చోటుదక్కించుకున్నాయి.

ప్రజాపక్షం
Telugu National Daily
హైదరాబాద్
శనివారం
04-04-2026
www.prajapaksham.in
GREATER HYDERABAD మహానగరి
GREATER HYDERABAD



## ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన ప్రారంభోత్సవం

**ప్రజాపక్షం/వికారాబాద్ :** డైట్ కళాశాల ప్రాంగణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనాన్ని స్పీకర్ ప్రసాద్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి కావలసిన నిధులను మంజూరు చేయిస్తానని ప్రసాద్‌కుమార్ హామీ ఇచ్చారు. అంతేకాకుండా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు. కళాశాల అభివృద్ధికి సహాయపడుతున్నటువంటి స్పీకర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పవి గీతాలక్ష్మి పట్నాయక్, మున్సిపల్ వైస్ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

### డిసిసి అధ్యక్షుడు తోటకూర వజ్రేష్‌యాదవ్

**ప్రజాపక్షం/శామీర్‌పేట:** పార్టీ బలోపేతానికి కృషి చేయాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. శుక్రవారం మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీలో డిసిసి అధ్యక్షుడు తోటకూర వజ్రేష్‌యాదవ్ ఆధ్వర్యంలో నూతనంగా నియామకాలు చేపట్టారు. జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా వేముల మహేష్‌గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శులుగా ఇటిక్యాల కృష్ణారెడ్డి, ఏనుగు జిలేందర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శిగా ఉద్దండపురం సత్యనారాయణలు నియమితులయ్యారు. అనంతరం మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్‌యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, టిపిసిసి అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్, జిల్లా ఆర్‌టిఎ మెంబర్ జైపాల్‌రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిసి జిల్లా కమిటీలో స్థానం కల్పించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు వేముల శ్రీనివాస్‌రెడ్డి, సాయిపేట శ్రీనివాస్, తుంగతుర్తి రవి, బొమ్మక్ శ్రీనివాస్, అలియాబాద్ మున్సిపల్ అధ్యక్షుడు తుంకి రమేష్,తదితరులు పాల్గొన్నారు.



81 లక్షల రూపాయల వార్షిక ప్యాకేజీ పొందిన సాత్విక్ ను అభినందిస్తున్న వైస్ ఛాన్సెలర్ డాక్టర్ సారధివర్మ, నైపుణ్యాల విభాగం డీన్ డాక్టర్ శ్రీనాథ్

## కెఎల్ యూనివర్సిటీ ప్లేస్‌మెంట్స్‌లో భారీ రికార్డు

**ప్రజాపక్షం/కూకట్‌పల్లి :** కెఎల్ యూనివర్సిటీ విద్యార్థులు ఈ విద్యా సంవత్సరంలో క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో విశేష ప్రతిభ కనబరిచారు. ఒక విద్యార్థి అంతర్జాతీయ కంపెనీలో రూ.81లక్షల వార్షిక ప్యాకేజీ సాధించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ డాక్టర్ పార్థసారధి వర్మ తెలిపిన వివరాల ప్రకారం పలువురు విద్యార్థులు రూ.52లక్షలు, రూ.44లక్షలు, రూ.40లక్షలు, రూ.34లక్షల ప్యాకేజీలను కూడా పొందారు. 150 మంది విద్యార్థులు రూ.25లక్షల ప్యాకేజీ, 630మంది రూ.15లక్షల ప్యాకేజీ సాధించారు. ఈ ఏడాది గూగుల్, అమెజాన్, జెపి మోర్గాన్ వంటి 342 ప్రముఖ కంపెనీలు క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ నిర్వహించగా, మొత్తం 6300కు పైగా ఆఫర్లు వచ్చాయి. ఇందులో 4750 మంది విద్యార్థులు ఇప్పటికే ప్లేస్‌మెంట్స్ పొందారు. ప్లేస్‌మెంట్స్ ప్రక్రియ ఇంకా కొనసాగుతుండగా మరిన్ని భారీ ప్యాకేజీలు వచ్చే అవకా శం ఉందని యూనివర్శిటీ అధికారులు తెలిపారు. గత 16సంవత్సరాలు గా అర్హులైన విద్యార్థులందరికీ 100శాతం ప్లేస్‌మెంట్స్ అందిస్తున్నామని వారు పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు నైపుణ్యాలను పెంపొందించే విధంగా ప్రత్యేక శిక్షణ అందించడం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని వెల్లడించారు. ప్లేస్‌మెంట్స్ విజయోత్సవాలను ఈ నెల 4న హైదరాబాద్‌లో, 11న విజయవాడ క్యాంపస్‌లో నిర్వహించనున్నట్లు యూనివర్సిటీ ప్రకటించింది.



## ఆదర్శగ్రామంగా మారుస్తా

### సర్పంచ్ మేకల సంతోష్ రెడ్డి

**ప్రజాపక్షం/నవాబుపేట్:** ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుకునేందుకు రాజకీయాలకు అతీతంగా అందరూ సంపూర్ణ సహకారం అందించాలని గ్రామ సర్పంచ్ మేకల సంతోష్ రెడ్డి గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం నవాబుపేట మండలం అత్తాపూర్ గ్రామ సర్పంచ్ సంతోష్ రెడ్డి, ఉప సర్పంచ్ పూలెందర్ పంచాయతీ పాలక కార్యవర్గ సభ్యులు సహకారంతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా సమస్యలే అజెండాగా ప్రస్తావిస్తు గ్రామంలో ప్రధాన సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం దశల వారీగా అభివృద్ధి జరుపుకుంటామని పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన నాలుగు నెలలో 35లక్షల నిధులతో పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. రెండు భవనాలు, జీవనోపాధి కార్యకలపాల కోసం వర్క్ షెడ్ నిర్మాణం, డ్వాక్రా భవనం, 15 లక్షలతో సీసీ రోడ్డు పనులు పూర్తి చేశానని అన్నారు. పార్టీలకతీతంగా గ్రామ అభివృద్ధి కోసం అందరితో కలిసి పనిచేస్తానని పేర్కొన్నారు. ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలను ప్రతి కుటుంబానికి చేరే విధంగా పని చేస్తానని అన్నాడు. దీనికి అత్తాపూర్ గ్రామ ప్రజలు, పెద్దలు, పాలక వర్గ సభ్యులు, సహకారం చాలా అవసరం అని అన్నారు.



## ఆలయ వార్షికోత్సవానికి ఈటలకు ఆహ్వానం

**ప్రజాపక్షం/చర్లపల్లి:** జిహెచ్‌ఎంసి 5వ డివిజన్ నాగారం పరిధిలోని శిల్పానగర్ కాలనీలో శ్రీ వెంకట మరకత చంద్రమౌళీశ్వర హనుమాన్ దేవస్థానం ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా శనివారం రావాలని మల్కాజ్‌గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్‌ను ఆలయ కమిటీ అధ్యక్షులు గూడూరు ఆంజనేయులుగౌడ్, ప్రధాన కార్యదర్శి అనంత్‌రెడ్డిలు మాజీ మున్సిపల్ చైర్మన్‌తో కలసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నక్క కిషోర్ గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమరయ్య పోరాటం స్ఫూర్తిదాయకం



**ప్రజాపక్షం/మేడ్చల్ మల్కాజిగిరి :** రైతాంగ పోరాటంలో దొడ్డి కొమరయ్య పోరాటం స్ఫూర్తిదాయకమని జిల్లా డిఆర్‌ఓ చంద్రావతి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఝాన్సి రాణిలు కొనియాడారు. దొడ్డి కొమరయ్య జంతి సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కార్యాలయంలో శుక్రవారం జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1946 తెలంగాణా రైతాంగ పోరాటంలో ఆయన కీలక పాత్ర పోషించారన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి వెంకటేష్, గట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

**నాగారంలో :** జిహెచ్‌ఎంసి 5వ డివిజన్ పరిధిలోని నాగారంలో దొడ్డి కొమురయ్య జయంది సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని అమరుడికి పుష్పాంజలి ఘటిస్తూ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన త్యాగాలు, చేసిన దొడ్డికొమురయ్య జయంతి సందర్భంగా అయనకు పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన





వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్‌రెడ్డి, టిడిపి అధ్యక్షులు కొండ జంగారెడ్డిలు హాజరై ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భూమి కోసం, భుక్తి కోసం పోరాడిన తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అన్నంరాజు శ్రీనివాస్, అనంత్‌రెడ్డి, సాయినాథ్‌గౌడ్, రవీందర్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

**ఉప్పల్‌లో:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య కురుమ జయంతిని రామంతపూర్ మినీ ట్యాంక్ బండ్ వద్ద ఘనంగా నిర్వహించారు. కురుమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, యువకులు, సంఘ రైతాంగ హక్కుల కోసం చేసిన పోరాటాన్ని స్మరించుకుంటూ సభ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ కురుమ సంఘం అసెంబ్లీ అధ్యక్షుడు రేవు కృష్ణయ్య కురుమ, రామంతపూర్ కురుమ సంఘం అధ్యక్షుడు రావుల జంగయ్య కురుమ, రామంతపూర్ బీరప్ప దేవాలయం చైర్మన్ సాగర్ రవి కురుమ, బాలం రవి కురుమ, తదితరులు పాల్గొన్నారు.



**వికారాబాద్‌లో:** వికారాబాద్ కలెక్టర్ కార్యాలయంలో బిసి వెల్ఫేర్ అధ్వర్యంలో ఏర్పాటు మాట్లాడుతూ తెలంగాణ సాయుద పోరటంలో తోలి వీరమరణం పొందిన యోధుడుగా దొడ్డి కొమరయ్య చరిత్ర చిరస్థాయిగా నిలిచారని, ఆయన ధైర్యం, తాగ్యం, సమాజానికి న్యాయంకోసం చేసిన పోరాటం మనకు స్ఫూర్తిదాయకం అని అన్నారు. రాజకీయ, సామాజిక రంగాలలో అన్యాయాలకు వ్యతిరేకం గా పోరాడిన కొమురయ్య ఆశయాలు గురించి నేడు ప్రసంగించు కుంటున్నామని అన్నారు. రైతుల హక్కులు ,పేదల సంక్షేమం కోసం మరువలేనిదన్నారు. ఈ సందర్భంగా యువత అయన జీవితం నుంచి సూర్తి పొందుతూ సమాజంలో న్యాయం, సమానత్వం కోసం కృషి చేయాలనిఅయన పూపిన మార్గం లో నడుస్తూ ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ అధికారి మాధవరెడ్డి తదితరులు పాల్గోన్నా రు.

## ఇంటింటికి సిపిఐ కార్యక్రమం



**ప్రజాపక్షం/కూకట్‌పల్లి :** కుల, మత అవకాశవాద రాజకీయాలను తిప్పికొడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సిపిఐ పిలుపునిచ్చింది. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా సమితి ఆధ్వర్యంలో ఏప్రిల్ 1నుంచి 10వ తేదీ వర కు నిర్వహిస్తున్న ఇంటింటికి సిపిఐ కార్యక్రమంలో భాగంగా కూకట్‌పల్లి మండలం శ్రీశ్రీ నగర్‌లో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ శ్రీశ్రీ నగర్ శాఖ కార్యదర్శి కె.మనోచారి అధ్యక్షతన నిర్వహించగా, కూకట్‌పల్లి మండల కార్యదర్శి జి.కృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం విద్య వైద్యం, ఉపాధి రంగాలు కార్పొరేట్ ప్రభావంలోకి వెళ్లి సామాన్య ప్రజలకు అందుబాటులో లేకుండా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సౌకర్యాల లేమితో ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి అప్పులపాలవుతున్నారని తెలిపారు. అలాగే నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉండటంతో యువతతో పాటు అన్ని వర్గాల ప్రజలు ఆందోళన లో ఉన్నారని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యం లో సిపిఐ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటింటికి వెళ్లి పార్టీ సిద్ధాంతాలు, ప్రజా వ్యతిరేక విధానాలపై అవగాహన కల్పిస్తూ ఉద్యమాన్ని కొనసాగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.రాజుగౌడ్, రాములు, ఉమారాణి, సాయమ్మ, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



## సిఐ కనకయ్యగౌడ్‌కు శుభాకాంక్షలు

**ప్రజాపక్షం/ఘట్‌కేసర్ :** పోచారం ఐటి కారిడార్ పోలీస్ స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సిఐ కనకయ్య గౌడ్‌ను తెలుగుదేశం పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గ అడ్‌హాక్ కమిటీ సభ్యులు, ఘనాపూర్ గ్రామమాజీ సర్పంచ్ వేముల సంజీవ గౌడ్,సామల జగన్మోహన్ రెడ్డి,పార్టీ సురేందర్ రెడ్డి, వేణు గోపాల్ రావు,సుభాష్ గౌడ్ లు శుక్రవారం పోచారం ఐటి కారిడార్ పోలీస్ స్టేషన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సంజీవ గౌడ్ మాట్లాడుతూ తమరి విధి నిర్వహణలో తమ వంతుగా మీకు తోడ్పాటును ఎల్లవేళలా అందిస్తామని ప్రజలకు మనోధైర్యాన్ని, భరోసా కల్పించాలని వేముల సంజీవ గౌడ్ కోరారు.

## సిఎం చిత్రపటానికి పాలాభిషేకం



**ప్రజాపక్షం/ఉప్పల్:** రామంతపూర్ డివిజన్‌లో అభివృద్ధి కార్యక్రమాలు వేగం పుంజుకున్నాయి.ఇంద్ర నగర్ ప్రాంతంలో ఎన్నో ఏళ్లుగా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న డ్రైనేజీ ట్రంక్ లైన్ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా కీలక ముందడుగు పడింది. ఇంద్ర నగర్ సత్యనారాయణ స్వామి ఆలయం నుంచి మార్కండేయ స్వామి ఆల యం వరకు ట్రంక్ లైన్ నిర్మాణ పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం 60 లక్షల నిధులు మంజూరు చేయడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సమస్యను గుర్తించి వెంటనే స్పందించిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ రఫీక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సిఎం చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ప్రజల సమస్యను సిఎం దృష్టికి తీసుకెళ్లి ప్రత్యేక చొరవతో నిధులు మంజూరు చేయించిన ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రతినిధి మహమ్మద్ తోఫీక్, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జలీల్ పాషా, ఉపేందర్ రెడ్డి, వల్లపు శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**ప్రజాపక్షం/చర్లపల్లి:** కాప్రా డివిజన్ పరిధిలోని కృపా విలాస్‌లో 60 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న స్టార్మ్ వాటర్ డ్రైన్ పనులు,మాణిక్‌సాయి ఎన్‌క్లేవ్‌లో 45 లక్షల వ్యయంతో సిసి రోడ్డు పనలకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో నీరు నిలిచిపోవడంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని సమస్యను పరిష్కరించాలని డ్రైన్‌ను ఏర్పాటు చేస్తున్నానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 'గుడ్ ఫ్రైడే' వేడుకలు



**ప్రజాపక్షం/వికారాబాద్:** క్రైస్తవుల పండుగలలో గుడ్ ఫ్రైడే ఒకటి క్రైస్తవులందరుదేవుడిగా ఆరాధించే ఏసుక్రీస్తు శిలువ వేసిన రోజే గుడ్ ఫ్రైడే, యేసుక్రీస్తు సిలువ మరణాన్ని స్మరించుకుంటూ గుడ్ ఫ్రైడే ను పురస్కరించుకుని క్రైస్తవులు భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు జరుపుకుంటారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని పలు చర్చిలలో గుడ్ ఫ్రైడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇమ్మనీయాల్ ఏజి చర్చిలో ఫాస్టర్ ఎలియాజర్ దైవసందేశం వినిపించారు. ఏసుక్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలు భక్తులకు వివరించారు. క్రైస్తవులలో ముఖ్యమైన పండుగలలో గుడ్ ఫ్రైడే ఒకటి. క్రైస్తవులందరూ దేవుడిగా ఆరాధించే ఏసుక్రీస్తుకు శిలువ వేసిన రోజే గుడ్‌ఫ్రైడే చరిత్ర ను పరశీలిస్తే తనకు శిలువ వేసిన రోజున శుక్రవారం కాబట్టి దీన్ని దీనిని గుడ్ ఫ్రైడే అని పిలుస్తారు. ఏసయ్య ప్రజలందరి రక్షణ కోసం తన జీవితాన్ని త్యాగం చేశాడని చాలా మంది నమ్ముతారు. ఈస్టర్ పండుగకు ముందుగా వచ్చేదే మంచి శుక్రవారం అని క్రైస్తవుల విశ్వాసం , గుడ్ ఫ్రైడే ను జిల్లా కేంద్రంలో ఘనంగా జరుపుకున్నా రు.



## గడప గడపకు సిపిఐ సభ్యత్వ నమోదు

**ప్రజాపక్షం/శామీర్‌పేట:** భారత కమ్యూనిస్ట్ పార్టీ శతజయంతి ఉత్సవాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఇంటింటికి సిపిఐ సభ్యత్వ నమోదును ప్రారంభించామని సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ మెంబర్ డిజి సాయిలు గౌడ్ అన్నారు. శుక్రవారం శామీర్‌పేటలో సిపిఐ పిలుపు మేరకు ఇంటింటికి సిపిఐ కార్యక్రమ సన్నద్ధ సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత యుద్ధాలు జరుగుతున్నాయని దీంతో ప్రజలు తీవ్ర కష్టాలకు లోనవుతున్నారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల కష్టాలను నియంత్రించడంలో విఫలమయ్యారని చెప్పారు. సిపిఐ ప్రజల పక్షాన నిలబడి పోరాటాన్ని మరింత బలపరిచేందుకు సిద్ధమైందని అన్నారు. ఇంటింటికి సిపిఐ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి కార్మికుడు, రైతులు, యువకులు ముందుకు వచ్చి విరాళాలు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి నరేంద్రప్రసాద్, సోగడ రమేష్, మల్లయ్య, భూమయ్య, కౌసల్య, కలమ్మ, మనెమ్మ, నాగరాణి, తదితరులు పాల్గొన్నారు.

## రెచ్చిపోయిన కల్లు వ్యాపారులు

* కల్లు వాహనాన్ని అడ్డుకోబోయిన సర్పంచ్‌పై దాడికి యత్నం
* ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోని వైనం


**ప్రజాపక్షం/తాండూరు:** తాండూరు మండల పరిధి చెనిగేష్‌పూర్ గ్రామంలో అక్రమ కల్లు వ్యాపారులు రెచ్చిపోయ్యారు. అక్రమంగా గ్రామంలో కల్లు విక్రహించరాదని గురువారం కల్లు వాహాన్ని గ్రామ సర్పంచ్‌తో పాటు గ్రామస్తులు అడ్డుకున్నారు. గ్రామంలో అనుమతి లేకుండా కల్లు విక్రహించవద్దని కల్లు సరఫరా చేస్తున్న వాహనాన్ని గ్రామ సర్పంచ్ ప్రవీణ్‌కుమార్‌గౌడ్‌తో పాటు గ్రామ



స్తులు అడ్డుకున్న విషయాన్ని తెలుసుకున్న అక్రమ వ్యాపారులు అక్కడి చేరుకుని వాహనాన్ని అడ్డుకుంటనే బాగుండదని, వెంటనే వాహానికి అడ్డు తొలగాలని అక్రమ వ్యాపారులు హెచ్చరించారు. వాహనానికి అడ్డు పడ్డ గ్రామ సర్పంచ్‌ను, గ్రామస్తులతో గొడవకు దిగిన అక్రమ వ్యాపారులు వారిని పక్కకు లాగేసి తమ వాహాన్ని అక్కడి నుండి తరించారు. గామంలో రెండు షాపులకు అనుమతి లేదని కల్లు విక్రహించవద్దని ఎక్సైజ్ సిఐ చెప్పిన మీరెండుతు గ్రామంలో కల్లు విక్రహిస్తున్నారని నిలదీశారు. కల్లు పంచాయతీ సైతం స్థానిక ఎంఎల్ఎ మనోహర్‌రెడ్డికి దృష్టికి సైతం తీసుక పోయ్యారు. కల్లు సోసైటి ద్వారా అమ్ముకోవడానికి తమకు అనుమతులు ఇచ్చారని తమ కల్లు వ్యాపారాన్ని అడ్డుకోవద్దని సోసైటి పెద్దలు సైతం ఎంఎల్ఎ ముందే హెచ్చరించారు. దీనిని బట్టి చూస్తుంటే గ్రామంలో అనుమతులు లేకుండా కల్లు విక్రయహించరాదని నిబంధనలు ఉన్నప్పటికి ఇలీగల్‌గా కల్లు విక్రయాలు కొనసాగుతున్న ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. ఇట్టి విక్రయాలపై ఎక్సై శాఖ అధికారులకు సైతం ఫిర్యాదు చేసిన స్పందన లేకపోవడం గమనర్హం. దీంతో చేది లేక గ్రామ సర్పంచ్ గురువారం గ్రామంలోకి వచ్చిన కల్లు వాహాన్ని అడ్డుకున్నారు. దీంతో ఇరు వర్గాల వారు వాగ్వివాదానికి దిగారు. ఈ కల్లు వ్యవాహారం ఎక్కడికి దారి తీస్తుందో చూడాలి మరి. అధికారులు వారిపై కేసులు చేస్తారా? తమకేది పట్టనట్లుగా వ్యవహరిస్తారా? చూడాలి

## భూసేకరణ నోటిఫికేషన్ వెనక్కి తీసుకోవాలి

**ప్రజాపక్షం/పరిగి:** ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటులో భూమి కోల్పోతున్న పరిగి మండల కాడ్లాపూర్ ,రాపోల్ గ్రామ రైతుల రిలేనిరాహర దీక్షలు 11వ రోజులు నిరాహర దీక్షలు చేస్తున్న సందర్భంగా మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా, మాజీ ఎమ్మెల్యే లు మహేష్‌రెడ్డి ,అనంద్ తో కలిసి దీక్షా శిబారాన్ని సందర్శించి రైతులకు మద్దతు తెలిపారు. భూమి తప్ప తమకు వేరే ఆధారం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేయగా బిఆర్‌ఎస్ అధినేత కేసిఆర్ అదేశాలమేరకు రైతులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం భూసేకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే వరకు పోరడుతామని అందుకు ఎవరు అదైర్యపడవద్దని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాక్షస అనందం పొందుతున్నాదని అన్నారు. రైతు కన్నీరు రాష్టానికి మంచిది కాదన్నారు. భూ సేకరణ నోటిపికేషన్ వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు పెద్దె ఎత్తున పాల్గొన్నారు.



## నూతన సిఐగా బొంగు పరమేశ్వర్

**ప్రజాపక్షం/తాండూరు:** తాండూరు పట్టణ నూతన సిఐగా బొంగు పరమేశ్వర్ బాధ్యతలు స్వీకరించారు. పట్టణ సిఐగా పనిచేసిన సంతోష్‌కుమార్‌ను బదిపై వెళ్ళడంతో ఆయన స్థానంలో తాండూరు పట్టణ నూతన సిఐగా బొంగు పరమేశ్వర్ బాధ్యతలు చేపట్టారు. బదిలిపై వెళ్ళిన సంతోష్‌కుమార్ తాండూరు పట్టణ సిఐగా గారెండు సంవత్సరాల పాటు పనిచేశారు. రెండు సంవత్సరాలు పట్టణ సిఐగా పనిచేయాడనికి అవకాశం కల్పించి తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి సంతోష్‌కుమార్ దన్యవాదాలు తెలిపారు.

